నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

ఉచిత సిలిండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చినరాజప్ప

– పాల్గొన్న కూటమి నాయకులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం కార్యక్రమం తహశీల్దార్ సిహెచ్.వరలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణలు పాల్గొని ఉచిత సిలిండర్ల పథకాన్ని నగదు నమూనా చెక్‌ను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్-6 పథకాల అమలులో భాగంగా ప్రతీ కార్యక్రమం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగానే ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన దానిలో భాగంగా నేడు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, ఎంపిడిఓ డి.శ్రీలలిత, ఎంఎస్ఓ భారతి, గ్యాస్ కంపెనీ అధినేతలు మండవిల్లి శ్రీనివాస ముత్యాలు, తలాటం గంగాధరరావు, వై.శ్రీరమణి, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

పోలవరంపై జగన్ అనవసరపు రాద్ధాంతం

– రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రభుత్వానికి ఆర్థిక నష్టం
– 2027 నాటికి పోలవరం పూర్తికి కూటమి ప్రభుత్వం కృషి
– నిత్య అవసరాలు ధరలు అదుపు చేస్తాం
– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రజల జీవనాడి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై జగన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సుభాష్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయన్నారు.

'ఏ'అంటే అమరావతి, 'పి' అంటే పోలవరం నినాదంతో.. అటు రాజధాని అమరావతి, ఇటు జాతీయ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణమే ధ్యేయంగా యుద్ధ ప్రాతిపదికన పనులు సాగుతున్నాయి అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు పోలవరం పై దృష్టి సారించకుండా కాలయాపన చేసి కూటమి ప్రభుత్వాన్ని నిందించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. జగన్ రివర్స్ టెండరింగ్ పేరుతో రూ.628 కోట్లు ఆదా చేసినట్లు గొప్పలు చెప్పుకొని ఆ స్థానంలో రూ.2268.68 కోట్లు ప్రభుత్వంపై అదనపు భారం మోపారన్నారు. గత ప్రభుత్వం సకాలంలో పనులు చేయక పోవడం వల్ల వేల కోట్ల నష్టం వాటిలిందన్నారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని రూ.11,762 కోట్లుతో 73% పనులు ప్రగతి సాధించి అటు కేంద్రం, ఇటు ప్రజల ప్రశంసలు పొందామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం రూ.4100 కోట్లతో 3.28 శాతం మాత్రమే పనిచేసి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆక్షేపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం పనులు ఓర్వలేని జగన్ ప్రజల్లో విషవాయువును వదులుతున్నారని ఆరోపించారు. కేవలం 11 సీట్లకే పరిమితమైన జగన్ ఏమిచేయాలో తోచక, పార్టీను కాపాడుకునే ప్రయత్నంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై బురద జలుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం తమ వంతు కృషి చేస్తు, నిధులు కూడా మంజూరు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేని వైసిపి నాయకులు లోలోపల కుమిలిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇది వారి ఆరోగ్యానికి మంచిది కాదని గ్యాస్ట్రిక్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని మంత్రి చలోక్తి విసిరారు. ప్రాజెక్టు తొలి దశ పూర్తి చేసేందుకు రూ.30,436 కోట్లు కేంద్రమంత్రి మండలి ఆమోదించింది అన్నారు. ప్రాజెక్టులో సాంకేతిక సవాళ్లు పరిష్కరించేందుకు అమెరికా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి వచ్చిన నిపుణుల బృందం పర్యవేక్షిస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 1.25 లక్షల ఎకరాలు భూమి సస్యశ్యామలం అవుతుంది అన్నారు. 2019 నాటికి సవరించిన ప్రాజెక్టు అంచనా వ్యయం 38 శాతం పెరిగితే మరో 15 వేల కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడుతుంది అన్నారు. జగన్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆగదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు ప్రాజెక్టు పూర్తి చేసే వరకు శ్రమిస్తూనే ఉంటారన్నారు. రాష్ట్రంలో నిత్యావసరాల వస్తువుల ధరలు పూర్తి నియంత్రణలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తుందని చెప్పారు. ఇటీవల వరుసగా సంభవించిన వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, కార్తీక మాసం వల్ల కూరగాయల ధరలపై కొంత ప్రభావం చూపిన మాట వాస్తవమేనని, అయినప్పటికీ ప్రజలపై భారం పడకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిత్యవసరాలైన ఆయిల్, చింతపండు, మినప్పప్పు, పెసరపప్పు తదితర ధరలు నేటికీ అందుబాటులోనే ఉన్నాయని మంత్రి అన్నారు. నిత్యవసరల వస్తువులు ధరలపై మాట్లాడేందుకు వైసీపీ నాయకులు డిబేటుకు సిద్ధమా అని మంత్రి సుభాష్ సవాల్ విసిరారు. సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ధరల నియంత్రణకు తమ ప్రభుత్వం, అధికారులు నిత్యం పనిచేస్తున్నారన్నారు.వైసిపి ప్రభుత్వం చేసే నిరాధార ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని మంత్రి సుభాష్ అన్నారు.

ప్రకృతి వ్యవసాయం రైతులకు మేలు

- దానే రాజు

ఎటపాక, మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల రైతులతోపాటు ప్రజలు కూడా చాలా మేలు జరుగుతుందని టిడిపి నాయకులు దానే రాజు అన్నారు. రైతుల సమస్యలు తీర్చడానికి కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' అనే కార్యక్రమాన్ని చేపడుతుందని వ్యవసాయశాఖ అధికారి రాబిన్ పేర్కొన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం పరిధిలోనీ పంట పొలాల్లో టీడీపి నాయకులు దానే రాజు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ పంటల్లో వచ్చె తెగులు, ఏయే పంటలు వేస్తే రైతుకు ఉపయోగం ఉంటుందీ తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చరల్ అసిస్టెంట్ భార్గవి, చిచ్చడి రాజులు,పెనుబల్లి సమ్మయ్య, రాఘవపురం, తెల్లం భద్రమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

'గంజాయి' నిర్మూలనకు సహకరించాలి

– నూతన డిఎస్పీ సాయి ప్రశాంత్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి రవాణా నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని రంపచోడవరం నూతన డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. 2022 ఏపిపిఎస్ బ్యాచ్‌కు చెందిన సాయి ప్రశాంత్ గ్రేహౌండ్స్‌లో చేసిన అనంతరం రంపచోడవరం డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రంపచోడవరం సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధాన సమస్యగా మారిన గంజాయి పంట, రవాణా, తరలింపుకు యువత సహకరించి, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. ఈవిషయంలో పోలీసుశాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ సాయి ప్రశాంత్ తెలిపారు. అలాగే రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల్లో భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని, యువత మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని, వాహనాలు తనిఖీ చేసి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు పోలీసు పరంగా వారి సమస్యలు పోలీసులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చునని, ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజలు నుండి వినతులు స్వీకరించేందుకు తొందరలో ఉన్నతాధికారులు అనుమతి తో గ్రీవెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. రంపచోడవరం సబ్ డివిజన్ పరిధిలోని వివిధ స్టేషన్లు కు చెందిన సిఐలు, ఎస్ఐలు నూతన డిఎస్పీ సాయి ప్రశాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఏజెన్సీ ప్రాంతంలో సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి సమన్వయంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.

పోలీసులు కొవ్వుత్తుల ర్యాలీ, రన్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం రంపచోడవరం మండలం బోర్నగూడెం రోడ్లో యూనిటీ రన్ పోలీసులు నిర్వహించారు. అలాగే పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని రంపచోడవరం డివిజన్ కేంద్రంలో పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. రంపచోడవరం సిఐ రవికుమార్, ఎస్సై సాదిక్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేస్తూ మెయిన్ రోడ్‌లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు నిత్యం పని చేస్తున్నారన్నారు. విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ర్యాలీ చేపట్టామన్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు నిత్యం పనిచేస్తారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సిఐ రవికుమార్, ఎస్ఐ సాదిక్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్కువ కుటుంబాలకు 100 రోజులు పని కల్పించాలి- ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపిఓ, టెక్నికల్ అసిస్టెంట్‌కు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో అర్హులు అందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని, ఎక్కువ కుటుంబాలకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు నిర్వహించే సమావేశాలలో ఇచ్చే సూచనలు పాటించాలన్నారు. సాంకేతిక సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏపిఓ శ్రీను బాబు, టిఎ అనిల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ వేగవంతం చేయండి

అల్లవరం, మేజర్ న్యూస్ : మండలంలో 23 సచివాలయంల పరిధిలో 9,332 పింఛన్లకు గాను ఉదయం 8 గంటలకు 4900 పింఛన్లు పంపిణీ చేశారు. 52 శాతం పూర్తి చేశారు. ఆధార్ సర్వర్ సమస్య వలన ఇబ్బందులు ఉన్నప్పటికీ శుక్రవారం సాయంత్రానికి 99%, శనివారానికి 100% పంపిణీ పూర్తి చేయాలని వివిధ సచివాలయంలు విజిట్ చేసి పింఛను పంపిణీ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఆధార్ సర్వర్ సమస్య డిఆర్‌డిఎ పిడి దృష్టికి తీసుకు వెళ్ళగా హెడ్ ఆఫీస్‌కు తెలిపి పరిష్కారం చేస్తామని బి.కృష్ణ మోహన్ తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. స్వాతంత్ర సమరయోధునిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు విలీనం కావడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలుడైన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్. అక్టోబర్ 31వ తేదీ ఉక్కుమనిషి 149వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి డాక్టర్ నాయుడు పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిని ఏకతాటిపై నిలిపి, ఐక్యతకు చిరునామాగా నిలచిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. లక్ష్య సాధనకు విద్యార్థులు ఆ మహా మనిషిని ఆదర్శంగా తీసుకొని ఉక్కు సంకల్పంతో లక్ష్యాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు " సంస్థానాల విలీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బి ఎస్ సి ప్రథమ సంవత్సరం చదువుతున్న డి ఎస్ ఎస్ ఎస్ భావన, పి స్వామి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు డాక్టర్ నాయుడు చేతులమీదుగా ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, గౌరీ ప్రియ, చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ ఎస్ వి ఆర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో దేవులపల్లి కృష్ణశాస్త్రి 127వ జయంతి వేడుకలు

– సంఘసంస్కర్త దేవులపల్లి కృష్ణశాస్త్రి
– ప్రముఖ రచయిత ర్యాలీ ప్రసాద్

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో భావ కవితా పితామహుడు , పద్మభూషణ్ దేవులపల్లి కృష్ణశాస్త్రి 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. భావ కవితా భాస్కరుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ అరసం కాకినాడ శాఖ అధ్యక్షులు పి సుబ్బరాజు మాట్లాడుతూ అభ్యుదయ, భావ కవితల తారతమ్యాన్ని వివరించి ఆత్మాశయ రీతిలో రచనలు చేసిన ఆంధ్ర షెల్లి దేవులపల్లి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలతో పాటు సాహిత్యాన్ని చదవాలని సాహిత్యం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. దేవులపల్లి వేడుకలు తమ కళాశాలలో నిర్వహించిన అరసం పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన అరసం ప్రధాన కార్యదర్శి శ్రీమతి పద్మజవాణి మాట్లాడుతూ దేవులపల్లి మన ప్రాంత కవి కావడం మన అందరి అదృష్టమని అన్నారు. కృష్ణశాస్త్రి పాటలను పాడి అలరించారు. విద్యార్థులు యువ కవులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా చేసిన ప్రముఖ రచయిత ర్యాలీ ప్రసాద్ కృష్ణశాస్త్రి జీవిత విశేషాలను తెలిపారు. కవి రచనలను వివరిస్తూ ఆయన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. గౌరవ అతిథి గరికపాటి సూర్యనారాయణ కృష్ణశాస్త్రితో తనకు గల అనుబంధాన్ని వివరించారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ, అద్దేపల్లి జ్యోతి కృష్ణశాస్త్రి రచనలను వివరించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో యువకవి సమ్మేళనం నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. కృష్ణశాస్త్రి రచించిన కవితలు, పాటల పోటీలను నిర్వహించి ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల తెలుగు శాఖ డీన్ టి తేజేశ్వరరావు, ప్రముఖ రచయితలు మాకినీడి సూర్య భాస్కర్, గౌరి నాయుడు, దుర్గాప్రసాద్, తదితర సాహితీ ప్రియులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : మహిళల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో భాగంగా ప్రతి ఇంటికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ కంపెనీ కార్యక్రమాన్ని గురువారం కొవ్వూరు పట్టణంలోని శివరామ గ్యాస్ ఏజెన్సీస్ నందు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేసిన ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తామని చెప్పిన విధంగా నేడు చేయడం జరుగుతుందన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు హయాంలోనే దీపం పథకం ఒకటి ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగిందని నేడు మహిళల సంక్షేమం కొరకు దీపం పథకం 2 ద్వారా మూడు గ్యాస్ సిలిండర్ లను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ,జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, ఆర్డీవో రాణి సుస్మిత,మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ శివరాం గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

తన సంతోషంతో పాటు తోటి వారు సంతోషంగా ఉండాలనే సంకల్పం గొప్పది

– టీడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమనేని రామకృష్ణ

కొవ్వూరు, మేజర్ న్యూస్ : సేవ అనేది నిరంతరప్రాయంగా చేస్తూ తన సంతోషంతో పాటు తోటి వారు సంతోషంగా ఉండాలని సంకల్పం గొప్పదని, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమనేని రామకృష్ణ అన్నారు. గురువారం దీపావళి పండుగను పురస్కరించుకుని కొవ్వూరు పట్టణంలోని శ్రీ విజయలక్ష్మి ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత పెరుమాళ్ళ ఉమామహేశ్వరరావు దొమ్మేరు గ్రామంలోని ఆదరణ అంధుల ఆశ్రమం అందులకు తెలుగుదేశం నాయకులు కంటమణి రామకృష్ణ చేతులమీదుగా, స్వీట్లు,దుప్పట్లు భోజనాలను వితరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అందులతో కలిసి దీపావళి బాణా సంచాను కాల్చారు.ఈ సందర్భంగా కంటమణి రామకృష్ణ మాట్లాడుతూ అంతత్వంతో బాధపడుతూ జీవనాన్ని సాగిస్తున్న అందులకు అండగా ఉండి వారికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు.పెరుమాళ్ళ ఉమామహేశ్వం రావు సేవా భావం కలిగిన వ్యక్తి అని, సమాజంలో అవసరతలను గుర్తించి సహాయం చేయడంతో పాటు19 సంవత్సరాల నుండి దొమ్మేరు ఆదరణ అందుల ఆశ్రమంలోని అందులతో దీపావళి పండుగను జరుపుకోవడం, సంతోష దాయకమన్నారు. పెరుమాళ్ళ ఉమామహేశ్వరరావు ఇలాంటి సేవా కార్యక్రమంలో మరెన్నో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదరణ అంధుల ఆశ్రమం దొమ్మేరు సభ్యులు, శ్రీ విజయలక్ష్మి ఇంజనీరింగ్ వర్క్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగిలో గురువారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు గ్రామస్తులు బ్యానర్ పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అల్లూరి జంక్షన్ జాతీయ రహదారి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మేదుగా గ్రామ శివారు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజల మాన ప్రాణాలను కాపాడడం కోసం విధి నిర్వహణలో అనేక మంది పోలీసులు ప్రాణాలు అర్పించి అమరులయ్యారిని ఎస్సై నరసింహ మూర్తి అన్నారు.అలానే గురువారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

పొట్టి శ్రీరాములు సేవలు అనన్య సామాన్యం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనలో భాగంగా తెలుగు వాడికి ప్రత్యేక గుర్తింపు తేవడంలో పొట్టి శ్రీరాములు సేవలు అనన్య సామాన్యం అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మట్టే వీర వెంకట వరప్రసాద్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కొవ్వూరు మెయిన్ రోడ్ ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు కొవ్వూరు ఆర్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొల్లేపర శ్రీనివాస్, తుమ్మలపల్లి నాగ రమేష్, ఎంబీఎస్ ప్రసాద్ (దత్తుడు) కక్కిరాల సోమయ్య, కాకి అనిల్ సూర్య, కోట్ల నానాజీ, చెక్క సూర్య గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని అర్హులైన లబ్ధిదారులకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో సంవత్సరానికి అర్హులైనవారికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితగా పంపిణీ ప్రారంభోత్సవానికి రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు శిరీష దేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉమ్మడి కూటమి ప్రభుత్వం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద కుటుంబాలకు ఒక సంవత్సరంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గతంలో వంట చెరుకుతో చాలా ఇబ్బంది పడి మహిళలు వంటలు చేసేవారని, ఇప్పుడు అటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికి అక్కడ గ్యాస్ అందుబాటులో వచ్చిందని ఆమె అన్నారు. మొదటి విడత నవంబర్ నెల నుండి మార్చి నెల వరకు గ్యాస్ ఉచితంగా ఒక సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. రేషన్ కార్డులు లేని వారు ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిన వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని, అదేవిధంగా కొత్త పింఛన్లు కూడా దరఖాస్తులు సమర్పించాలని ఆమె అన్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్ కొరకు అదేవిధంగా గ్యాస్ కొరకు పంచాయతీ సచివాలయంలో గాని, యాప్‌లో గాని, ఆన్లైన్లో గాని అప్లోడ్ చేసుకోవచ్చని ఆమె అన్నారు. ఉమ్మడి

కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండి కేంద్ర రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆమె అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో 6 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 75,689 గ్యాస్ కనెక్షన్లకు గాను 59,903 మంది దీపం 2 (3 ఉచిత గ్యాస్ సిలిండర్) పథకమునకు అర్హులుగా గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు ముందుగా గ్యాస్ బుక్ చేసుకుని డబ్బులు చెల్లించిన యెడల 24 గంటల నుండి 48 గంటలలోపు చెల్లించిన డబ్బులు లబ్ధిదారుల ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎవరికైనా గ్యాస్ సిలిండర్‌కు చెల్లించిన డబ్బులు అకౌంట్లో జమ కాని ఎడల సంబంధిత ఎంపీడీవోలను సంప్రదించాలని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్లకు సబ్సిడీ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గతంలో దీపం పథకం ద్వారా మహిళలకు ఉచితముగా అర్హులైనవారికి గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుమారు 200 కోట్ల రూపాయలు వ్యాయామంతో సంవత్సరానికి అర్హులైన వారికి మూడు సిలిండర్లు పంపిణీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం దీపం 2 పథకం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల నుండి జులై నెల వరకు మొదటి విడత, ఆగస్టు నుండి నవంబర్ వరకు రెండో విడత, డిసెంబర్ నుండి మార్చి నెల వరకు మూడో విడత ఉచిత గ్యాస్ పంపిణీ అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఉచిత గ్యాస్ కు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, గ్యాస్ కనెక్షన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ విధివిధానాలు సంబంధిత ఎంపీడీవోలను సంప్రదించాలని ఆయన అన్నారు.ఈ పథకం అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగపరచుకోవాలన్నారు. అనంతరం శాసనసభ్యులు చేతులు మీదుగా ప్రాజెక్ట్ అధికారి చేతులు మీదుగా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె.బాలకృష్ణ, ఎంపీటీసీ వి.లక్ష్మి, జిసిసి డిఎం జి.పార్వతీశ్వరరావు, తాసిల్దార్ ఏ.వీ.ఎస్. సత్యనారాయణ, ఎంపీడీవో ఎస్.శ్రీనివాసరావు, ఏఎస్ఓ విజయ భాస్కర్, ప్రజా ప్రతినిధులు అడబాల బాపిరాజు, కారం సురేష్, పి.వై. నిరంజనీదేవి, అనంత మోహన్, కారం సింహాచలం, పండా చెల్లన్న దొర, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా దీపావళి వేడుకలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరం డివిజన్‌కు చెందిన రాజవొమ్మంగి మండలంలో వాడ వాడలా దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం దీపావళి పర్వదినాన్ని పరిష్కరించుకొనిసాయంత్రం ప్రతి ఇంటా ప్రమిదలలో ఒత్తులు వేసి దీపాలను వెలిగించారు. దీపావళి దివ్వెటలను కొట్టి దైవ ఆరాధన చేశారు. కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు నిర్వహించి బంధువులకు స్నేహితులకు స్వీట్లను పంచి పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సమేతంగా దీపావళి క్రాకర్స్ కాల్చి టపాసులు పేల్చి సందడి చేశారు. ప్రతి దేవాలయంలో దీపాలు వెలిగించి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని భక్తులుపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొల్లపల్లి సత్య సూర్య కుమారి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

కానూరులో దీపం పథకం ప్రారంభించిన కూటమి నాయకులు

పెరవలి, మేజర్ న్యూస్ : కానూరు గ్రామంలో నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం దీపం పథకం కార్యక్రమాన్ని కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి ఆర్థిక భద్రత కల్పించాలనదే కూటమి ప్రభుత్వ విధానం అన్నారు. ఈ కార్యక్రమంలో కానూరు గ్రామంలో దీపం పథకంలో ఉచితగ్యాస్ పొందిన ఇద్దరు లబ్ధిదారులకు గ్యాస్ బండలను కానూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాకలపూడి వీర్రాజు, ముళ్లపూడి రాజేంద్రప్రసాద్ (రాజు), ల చేతులమీదుగా అందజేశారు.ఈకార్యక్రమంలోకొమ్మిశెట్టి రామకృష్ణ, యడ్ల చంటి, బూరుగుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

పెరవలి మండలంలో 92 శాతం పెన్షన్లు పంపిణీ

– పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ సునీల్ వినయ్

పెరవలి, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో భాగంగా నవంబర్ ఒకటవ తేదీ శుక్రవారం పెరవలి మండలంలో 10290 పెన్షన్స్ గాను ఈ రోజు సాయంత్రం 5:30 వరకు 9402 పెన్షన్స్ ఇవ్వడం జరిగింది. మొదటి రోజు పలు మార్లు సాంకేతిక సమస్యలుఎర్పడినప్పటికి 92% శాతం పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో పెరవలి సిహెచ్ వెంకట రమణ తెలియజేశారు. పెరవలి మండలంలో పెన్షన్ ల పంపిణీ నీ పెరవలి మండలం స్పెషల్ ఆఫీసర్ సునీల్ వినయ్ పరిశీలించారు. దీనిలో భాగంగా కానూరు పంచాయతీ వద్ద పెన్షన్ పంపిణి పరిశీలించారు.

కోటా శ్రీను తల్లి సుబ్బాయమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శేషారావు

– కడసారి చూసేందుకు భారీగా తరలివచ్చిన జనం



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామ సర్పంచ్ నల్లాకులవెంకటేశ్వరరావు (కోటా శ్రీను) తల్లి నల్లాకుల సుబ్బాయమ్మ వయసు (78) హార్ట్ ఎటాక్ తో అక్టోబర్ 31వ తేదీ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు. ఆమె పెద్ద కుమారుడు నల్లాకుల వెంకటేశ్వరరావు నల్లాకులవారిపాలెం ప్రస్తుత గ్రామ సర్పంచ్ మరియు మండల తెలుగుదేశం పార్టీలో క్రియాశీల నాయకుడు కావడంతో నల్లాకుల సుబ్బాయమ్మ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు వెంటనే నల్లాకులవారిపాలెం గ్రామానికి వచ్చి సుబ్బాయమ్మ గారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కోటా శ్రీను కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. కోటా శ్రీను తల్లి స్వర్గస్తులైన సంగతి తెలుసుకున్న పెరవలి మండలానికి చెందిన వివిధ గ్రామాల నాయకులు తెదేపా కార్యకర్తలు భారీగా తరలివచ్చి సర్పంచ్ కోటా శ్రీను కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మంత్రి సుభాష్‌ను కలిసిన నూతన ఆర్డిఓ అఖిల

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం నూతన ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టిన దేవరకొండ అఖిల శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్డీవో అఖిలకి అభినందనలు తెలిపారు.

వలంటీర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఎపి గ్రామ వార్డు వలంటీర్ల సంఘం (సిఐటియు అనుబంధ) పిలుపు మేరకు పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ మాధవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్.శ్రీనివాస్, వలంటీర్ల యూనియన్ నాయకులు రవిలు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు వలంటీర్లను రాజీనామా చేయొద్దని, మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే వలంటీర్లను కొనసాగిస్తానని, అలాగే పారితోషికంను రూ.5వేల నుండి పదివేలకు పెంచుతామని హామీ ఇచ్చిన విషయం మర్చిపోకూడదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు పూర్తి కావస్తున్నా నేటికి ఒక రూపాయి వేతనం కూడా ఇవ్వలేదని, తక్షణం వేతనాలు చెల్లించాలని వారు కోరారు. నవంబర్6న జరిగే క్యాబినెట్ మంత్రుల సమావేశంలో వలంటీర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.విజయ, టి.శ్రీజ, కిరణ్మయి, సుబ్బలక్ష్మి, శ్రీకాంత్, బంగారయ్య, భాను, రమణమ్మ, విజయ, నవీన్, దినేష్, స్వామి, రవి పాల్గొన్నారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, గౌరి, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యం

కొవ్వూరుమేజర్‌న్యూస్ : సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యమని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్ కుమార్ అన్నారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, దీపావళి పండుగను జరుపుకుని గ్యారేజ్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు సమిష్టిగా కలిసి పని చేస్తేనే విజయాన్ని అందుకోగలమని సంస్థ అభివృద్ధికి దోహదపడగలమని తెలిపారు. సంస్థ అభివృద్ధి చెందుతేనే కార్మికుల కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు.ఆర్టీసీ కార్మికులందరూ సమిష్టిగా కృషి చేసి కొవ్వూరు డిపో అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో గ్యారేజ్ అసిస్టెంట్ సూపర్వైజర్ ఎస్.కె.మౌలాలి, హెడ్ కానిస్టేబుల్ గాంధీ, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలు వారి జీవితంలో నవోదయం - డాక్టర్ గోపి

కాకినాడ, మేజర్ న్యూస్ : పండుగలు నిర్వహించుకోవడం ద్వారా ఆ పిల్లలకి కొత్త ఆనందంతో పాటు తమకు అందరూ ఉన్నారన్న భావన కలుగుతుందని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపినాథ్ అన్నారు. రోటరీ చేయూత భవన్‌లో దీపావళి వేడుకలను ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. గౌరవ అతిథిగా డాక్టర్ త్రిమూర్తులు రాయుడు పాల్గొన్నారు. చేయూత భవన్‌లో నివాసముంటున్న పిల్లలకు పండుగలు మరియు ఇతర వేడుకలు సొంతంగా నిర్వహించుకునే అవకాశాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అభినందించారు. వారి విద్యాభివృద్ధికి అండగా ఉంటూ వారిలో మనోధైర్యంతోపాటు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన సదుపాయాలను కల్పించడంలో చేయూత స్వచ్ఛత సేవా సంస్థ కార్యదక్షత ప్రశంసనీయమన్నారు. దీపావళి వంటి అతి ముఖ్యమైన పండుగను పండుగ వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయడం సామాన్య విషయం కాదని వారి ఆరోగ్య భద్రత కూడా నిర్వాహకులకు ప్రథమ కర్తవ్యం అన్నది తెలుస్తోందని, ఎంతో క్రమశిక్షణతో పిల్లల చేత దీపావళి సామాన్లను వెలిగించడం అంటే వారికి కూడా పండుగ ఆనందాన్ని అందించాలన్న దృక్పథం చేయూత సంస్థ సభ్యులలో తాను గమనించానని డాక్టర్ గోపీనాథ్ అన్నారు.

లాస్య హాస్పిటల్ అధినేత డాక్టర్ త్రిమూర్తులు రాయుడు మాట్లాడుతూ పిల్లలకు దీపావళి పండుగ సందర్భంగా స్వీట్లు మరియు దీపావళి సామాన్లను కుమారుడితో కలిసి అందజేశారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థుల యొక్క జీవన విధానం తమ పిల్లలకు పరిచయం చేయాలన్న దృక్పథంతో తీసుకురావడం జరిగిందని చెప్పారు. అతిథులకు స్వాగతం చెప్పడంలో చేయూత పిల్లలు వినూత్న రీతిలో అభిమానాన్ని చాటుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు ఏర్పాట్లు అత్యంత వైభవంగా చేశారు. జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు సురభి శారద, కార్యదర్శి ఆలీ మొహమ్మద్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

రోల్ మోడల్‌గా కల్చర్& ఆర్పన్ అవుట్‌రీచ్ డైరెక్టరేట్

– తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థుల విద్యార్థులకు అండగా సిఓఓ

– విద్యార్థులతో ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించిన విసి మురళీకృష్ణ

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం మధ్యాహ్నం కల్చర్ & ఆర్పన్ అవుట్‌రీచ్ (సిఓఓ) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించారు. సిఓఓ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.సిహెచ్.సాయిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్‌లు అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల్లో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థుల బాగోగులు చూసుకునేందుకు గాను మొట్టమొదటిసారిగా కల్చర్ & ఆర్పన్ అవుట్‌రీచ్ పేరుతో డైరెక్టరేట్‌ను ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ డైరెక్టరేట్ దేశంలోని అన్ని యూనివర్శిటీలకు మరియు ఉన్నత విద్యాసంస్థలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. వీరికి విద్యాపరంగా ఎటువంటి అవసరం ఉన్నా సిఓఓ డైరెక్టరేట్ ద్వారా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే అనుబంధ కళాశాలల ద్వారా ఈ కేటగిరీ విద్యార్థుల వివరాలను సేకరించడంతో పాటు సిఓఓ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో సిఓఓ వాట్సాప్ గ్రూపును ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. త్వరలో అనుబంధ కళాశాలల విద్యార్థులను స్టూడెంట్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్ క్రింద నేపాల్ మరియు తైవాన్ దేశాలకు పంపించడం జరుగుతుందని, సిఓఓ గ్రూప్‌లోని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నామన్నారు. వీరిలో పాస్‌పోర్ట్‌లు లేనివారు త్వరితగతిన పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థులైన ఐఏఎస్ అధికారులచే క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ (సిఆర్‌టి) తరగతులు, సివిల్స్ సాధనకు అవగాహన సదస్సులు ఏర్పాటుచేస్తామన్నారు. త్వరలో సిఓఓ గ్రూప్ విద్యార్థులతో యూనివర్శిటీలో సమావేశం నిర్వహించి వారితో ఒకరోజు గడిపేలా చర్యలు తీసుకుంటామన్నారు.రెక్టార్ ప్రొ. కె.వి.రమణ మాట్లాడుతూ సిఓఓ గ్రూప్‌లోని ఇద్దరు విద్యార్థి (బాలిక)లకు వారు జీవితంలో స్థిరపడే వరకు అండగా నిలుస్తానన్నారు. ఉన్నతస్థాయిలో ఉన్న తన మిత్రులు కూడా ఈ కార్యక్రమానికి తోడ్పాటును అందించనున్నట్లు వివరించారు. ఏఐసిటిఈ ఆధ్వర్యంలో ఈ కేటగిరీ విద్యార్థులకు అందించే రూ.50వేలు స్కాలర్‌షిప్ గురించి ఎవరికీ తెలియడం లేదని, ఈ స్కాలర్‌షిప్‌పై విద్యార్థులకు అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ సిఓఓ కేటగిరీ విద్యార్థులను ఆదుకునేందుకు చాలా మంది స్పాన్సర్‌లు ఉన్నారని, వారిని సంప్రదించి దాతల ద్వారా ప్రాధాన్యతాపరంగా వీరి అవసరాలను తీర్చవచ్చునన్నారు. సిఓఓ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ. సి.హెచ్.సాయిబాబు మాట్లాడుతూ అనుబంధ కళాశాలల నుండి ఇప్పటివరకు 41మంది విద్యార్థులను తమ పూర్తి వివరాలను పంపించడం జరిగిందని, వివరాలను అందజేయని విద్యార్థులు యత్‌బఎఇశీశీఏస్త్రమ్ఖఅశ్రీ.ఇశీఏ మెయిల్ ఐడికి త్వరితగతిన పంపించాలని సూచించారు. విద్యార్థులు తమకు అందజేసిన విద్యాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పివిపి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఈ కేటగిరీ విద్యార్థులు ఆరుగురు ఉన్నారని, వారికి మేనేజ్‌మెంట్‌ను సంప్రదించి 50 శాతం ఫీజు రాయితీ కల్పించడంతో పాటు ల్యాప్‌టాప్‌లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ మీటింగ్‌లో పాల్గొన్న పలువురు సిఓఓ కేటగిరీ విద్యార్థులు మాట్లాడుతూ తమకు సిఆర్‌టి తరగతులు నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, ల్యాప్‌టాప్‌లు అందజేయాలని, విద్యాపరమైన అవసరాలను తీర్చాలని కోరారు.ఈ సమావేశంలో జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిఓఓ కేటగిరీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 71వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం ద్వారా సాధించిన ఆంధ్ర ప్రదేశ్ కేంద్రప్రభుత్వ కబంధ హస్తల క్రింద నలుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతా శ్యామ్ రవిప్రకాష్ 71వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా బొంత శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రుల ప్రాణత్యాగాలకు ఆత్మగౌరవనికి విలువ లేకుండా పోయందని అన్నారు.

34 మంది ప్రాణ త్యాగం చేసి సంపాదించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేసేందుకు కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడ్డుకొనకపోవడం దుర్మాగమైన చర్య అని పేర్కొన్నారు.సుమారు 4లక్షల కోట్ల రూపాయలు విలువైన విశాఖ ఉక్కు పరిశ్రమను కేవలం 41వేలకోట్లకు అమ్మాలనుకోవడం, కార్మికులకు జీతాలు ఇవ్వకుండా పస్తులు పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. భవిష్యత్ లో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి స్థాయిలో ఆందోళన చేపడుతమని పేర్కొన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీనీ స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి ఆశయాలను అమలు చేయడంలో టీడీపీ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.స్వర్గీయ పొట్టి శ్రీరాములు స్వర్గీయ టి.అమృతరావు విశాఖ ఉక్కు కోసం ప్రాణాలు కోల్పోయిన 34మంది త్యాగాలను వృధా పోనియమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెం మురళి, నేతల ప్రసాద్, దొడ్డి వెంకటేశ్వర్లు,మామూడూరి బంగారు రాజు, కొయ్య వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

యజ్ఞంలా సామాజిక పింఛన్ల పంపిణీ : ఎమ్మెల్యే 'బడేటీ '

ఏలూరు,మేజర్ న్యూస్: సమాజ శ్రేయస్సే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తోన్న కూటమి ప్రభుత్వం యజ్ఞంలా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీని ఒక నిర్వహిస్తోందని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) స్పష్టం చేశారు. స్థానిక 6,7 డివిజన్‌లలో లబ్దిదారుల ఇళ్ళకే నేరుగా వెళ్ళి పింఛన్లు అందించడమే కాకుండా వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పలువురు స్థానిక మహిళల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయా సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దశలవారీగా ఎన్నికల మేనిఫెస్టో అమలుకు కృషిచేస్తోందన్నారు.

ఇందులో భాగంగా పింఛన్ల పంపిణీని బాధ్యతగా నిర్వహిస్తు వస్తున్నామన్నారు. నేటి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. జనసేన ఏలూరు ఇన్‌ఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు, కో –ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి పాతరేస్తే,, తిరిగి కూటమి ప్రభుత్వం ఊపిరిలూదుతోందని అన్నారు.

దివ్యాంగులతో దీపావళి జరుపుకున్న మంత్రి డాక్టర్ 'నిమ్మల'

పాలకొల్లు,మేజర్ న్యూస్: దీపావళి పం డుగను పాలకొ ల్లులోని అంజలి మా నసిక వికలాంగుల కేంద్రంలోని చిన్నారులతో కలిసి రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి రామానాయుడు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆయన తన భార్య, కుమార్తెలతో కలిసి చిన్నారులకు మిఠాయిలు పంచి బాణాసంచాను వారితో కాల్చడం జరిగింది. స్వయంగా మంత్రి తమమధ్యపండుగను జరుపు కోవడంతో చిన్నారుల కళ్ళల్లోవెలుగులునింపాయి.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నాహత్యలు, అత్యాచారాలు, యాసిడ్ దాడులకు పాల్పడుతున్న వారే నాదృష్టిలోనిజమైన వికలాంగు లన్నారు.పుట్టుకతోనే అవయవ లోపంతో ఉన్న ఇటువంటి వారిని అందరూ దేవుని బిడ్డలు మాదిరిగా చూసుకోవాలన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులకు కొంతలో కొంత భారం తగ్గించాలనే ఉద్దేశంతోనే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఫించ్చన్ సొమ్మును మూడు వేలు నుంచి ఆరు వేలుకు, మంచంపై కదలలేనివారికిరూ.5వేలునుంచి రూ.15వేలకు పెంచి ఇస్తున్నామని ఇదిదేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని మంత్రి రామానాయుడు తెలిపారు. భవిష్యత్తులోను మరింత అండగాఉంటామనిమంత్రి రామానాయుడు అన్నారు.

పెన్షన్లు పంపిణీ 100 శాతం పూర్తిచేయాలి : జెసి రాహుల్ కుమార్

పాలకోడేరు,మేజర్న్యూస్: పాలకోడేరు మండలం మోగల్లు గ్రామం సచివాలయం–1 పరిధిలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుని ఇంటి వద్దనే పెన్షన్ సొమ్మును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ ఒకటో తేదీనే 100 శాతం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని అన్నారు. పెన్షన్ దారులు ఎవరు ఇబ్బంది పడకుండా అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఒక్క మోగల్లు సచివాలయం 1 పరిధిలో వృద్ధులు, వికలాంగులు, వితంతు, ఒంటరి మహిళలకు 606 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు పెన్షన్ తో పాటు పిడిఎస్ సరుకులు పంపిణీ కూడా అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.33 లక్షలు లబ్ధిదారులకు రూ.96 కోట్లు ఉదయం నుండి అందించడం జరుగుతుందని చెప్పారు.

– రేషన్ షాపులు ఆకస్మిక తనిఖీ చేసిన జెసి

–మోగల్లు గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గ్రామంలోని 25,28 నెంబర్ రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎలక్ట్రానిక్ కాటా తూకాన్ని తనిఖీ చేశారు. పంపిణీలో అవకతవ కలు జరగకుండా, ఒక్క ఫిర్యాదు రాకుండా సకాలంలో పంపిణీ జరగాలన్నారు.

అనంతరం మోగల్లు కోరుకొల్లు రహదారి పక్కన పోరంబోకు స్థలంలో నివాసం ఉంటున్న వారి ఇంటిని పరిశీలించి ఇంటి పన్ను కడుతున్నారా అని ఆరా తీశారు అధికారుల నుండి కట్టడం లేదని సమాధానం రావడంతో లేఅవుట్‌లో స్థలంకేటాయించి ఆక్రమణ తొలగించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలోతహసిల్దార్ ఎన్.బి. విజయలక్ష్మి, ఎండిఓవి.రెడ్డియ్య,గ్రామసర్పంచ్ మల్లీపూడి కృష్ణకుమారి, సివిల్ సప్లై డిటి జి.ఆది శేషయ్య, సచివాలయం కార్యదర్శులు సుజాత, వీరమల్లు మహాలక్ష్మి, వీఆర్వో పి.సురేష్,గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు

భీమవరం,మేజర్ న్యూస్: నవంబర్ 1వ తేదీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి కెఆర్ఆర్‌సి స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్ బి.శివ న్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కె .సి హెచ్ అప్పారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పూల మాలలు వేసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ చేసిన ఆంధ్రుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. ఈకార్యక్రమంలో కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కేసి హెచ్ అప్పారావు, విద్యాశాఖ సహాయ సంచాలకులు సంధ్య, మధ్యాహ్న భోజన పథకం కోఆర్డినేటర్ కుక్కల కృష్ణారావు, గుంటపల్లి చిన్నయ్య, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ చేసిన ఉద్యోగులు ఓటర్‌గా నమోదు కావాలి

– ఉమ్మడి ప.గో.జిల్లా ఎన్జీవో అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాసరావు

ఏలూరు,మేజర్ న్యూస్: ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగలందరితో రాబోయే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్లు గా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ చేసిన ఉద్యోగి జిల్లాలో ఓటరుగా నమోదు కావాలని,ఈ నెల 6వతేదిలోపు ఫారం 18ని పూర్తి చేసి,పట్టణాల్లో మున్సిపల్ కార్యాలయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎం.పి.డి.ఓ కార్యాలయంలో గానీ,ఆన్లైన్లోగానీ ఓటరుగా నమోదు చేసుకోవ చ్చని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాసరావు తెలిపారు.

దళితుల కరెంట్ మీటర్లను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : దళితుల కరెంటు మీటర్లను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి ఏ. మాల్యాద్రి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ అన్నారు. మండలంలోని రెడ్డి గణపవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి, ఫ్రాన్సిస్ లు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ సబ్సిడీని సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల మీటర్లను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో దళిత గిరిజనులను బెదిరించి విద్యుత్ బిల్లులను అక్రమంగా కట్టిస్తున్నారని ఆరోపించారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వాం విఫలం అయిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల ఉచిత విద్యుత్ పై ప్రకటన చేయాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మొగలి గంగరాజు, కే కొండయ్య, మారయ్య, బాబురావు,జిదుర్గమ్మ,రమాదేవి చంద్రరావు తదితరులు ఉన్నారు.

డిసెంబర్‌లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

– జిల్లా కార్యదర్శి ఎ.రవి విజ్ఞప్తి

ఏలూరు,మేజర్న్యూస్: డిసెంబర్ 13,14,15 తేదీల్లో ఏలూరు జిల్లా బుట్టాయిగూడెంలో జరిగే సిపిఎం 26వ ఏలూరు జిల్లా మహాస భలను జయప్రదం చేయాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది.ఈమేరకు సిపిఎం ఏలూరు జిల్లా కార్యాలయంలో శు క్రవారం నాడు సిపిఎం 26వ ఏలూరు జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్, పి.కిషోర్, జిల్లా కమిటి సభ్యులు కె.శ్రీని వాస్, ఏలూరు నగర నాయకులు వి.వి.వి.ఎస్. ప్రసాద్‌లు ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ 3 సంవత్సరాలకు ఒకసారి జరిగే జిల్లా మహాసభలు ఈసారిఏజెన్సీ ప్రాంతమైన బుట్టాయిగూడెంలో డిసెంబర్ 13,14, 15తేదీల్లో జరుగుతున్నాయని తెలిపారు.డిసెంబర్ 13నతేదీన వేలా ది మందితో బుట్టాయిగూడెంలో భారీ ప్రదర్శన – బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు, జిల్లా వ్యాపితంగా ఉద్యమాలకు ప్రతినిధులుగా ఎన్నికైన 250 మందితో 14, 15 తేదీల్లో ప్రతినిధుల సభ జరగను న్నాట్లు స్పష్టం చేశారు. ప్రజల మేలు కోసం పాటుపడే సిపిఎం ను ఆదరించాలని, ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే రౌడీషీట్

– కోడిపందాలు,పేకాటకు దూరంగా ఉండాలి : డీఎస్పీ ప్రసాద్

పెదవేగి,మేజర్ న్యూస్: కోడిపం దాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించేవారిని గుర్తిస్తున్నామని, అలాంటివారిపై అవసరమైతే రౌడీషీటు తెరుస్తామని నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్ తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణా లను గురువారం తనిఖీ చేసిన ఆయన అగ్ని నిరోధక ఏర్పాట్లు ఉన్నవి,లేనివీ పరిశీలించారు. అనంతరం పెదవేగి పోలీస్ స్టేషన్ను సందర్శిం చారు. ఈ సందర్భంగా డీఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ. సంక్రాంతి సీజను సమీపిస్తున్న తరుణంలో కోడిప ందాలు, పేకాట వంటివి ఎక్కువుగా జరుగుతాయనే సమాచారం వచ్చిందని,దీన్ని దృష్టిలో పెట్టుకుని కోడిపందాల నిర్వాహకులను గుర్తిస్తున్నామన్నారు. పందాల నిర్వహణను నిలిపివేయాలని చెప్తా మని, కాదని పందాలు,జూడాలు నిర్వహణకు పూనుకుంటే అలాంటివారిపై రౌడీషీటు తెరుస్తామని ఆయన హెచ్చరించారు. జూదాల కారణంగా యువత పెడత్రోవ పడుతున్నారని.జూదంలో సొమ్ము పోగొట్టుకుని, దొంగతనాలు, నేరాలకు పాల్పడుతు న్నారని ఆయన పేర్కొన్నారు.అలాంటివారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. సన్మార్గంలో పెట్టడానికి చర్యలు తీసుకుంటామని జూదాల కారణంగా కలిగే నేర ప్రవృత్తి. ఆర్థికంగా, సామాజికంగా జరిగే నష్టాలపై గ్రామాల్లో సదస్సులు పెట్టి, అవగాహన కల్పిస్తామని డీఎస్పీ ప్రసాద్ వివరించారు. తొలుత స్టేషన్లో రికార్డులను పరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేశారు. పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: తాను పుట్టిన ఊరు ప్రజలకు వైద్య సేవలు అందించడం ఎంతో హర్షించతగ్గ విషయమని పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అచ్చియ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల లో డాక్టర్ గా పనిచేస్తున్న గంగాధర్ తన స్వగ్రామమైన అచ్చయ్యపాలెంలో ఆమెన్ ట్రస్ట్ సహకారంతో వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుట్టి పెరిగిన తన ఊరి ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండటం కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్రెడ్డి ఇవాంజెలిన్ అశోక్‌ను అభినందించారు. ఏజెన్సీ ప్రాంతంలో మరెన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 153 మంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి.గంగాధర్ రావు, చంటిబాబు, కరిముల్లా,మణికంఠ, ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇవాంజెలిన్ అశోక్, పోడియం సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విసి మురళీకృష్ణ చేతుల మీదుగా డే కేర్ సెంటర్ పునఃప్రారంభం

కాకినాడ, మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం నాగవల్లి హాస్టల్‌లోని డే కేర్ సెంటర్‌ను ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ పునఃప్రారంభించారు. ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ (ఇఓడబ్ల్యు&జి) ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.యు.వి.రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ. డి.కోటేశ్వరరావులు అతిథులుగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ కోవిడ్ తదితర కారణాల వలన తాత్కాలికంగా మూతబడిన డే కేర్ సెంటర్‌ను పునఃప్రారంభించడం అభినందనీయమన్నారు. డే కేర్ సెంటర్ వలన చిన్నారుల తల్లిదండ్రులు విధుల్లో ఉన్న సమయంలో ఒత్తిడికి గురికారన్నారు. ఈ సెంటర్‌కు వచ్చే చిన్నారులకు మంచి సూక్తులు నేర్పించడంతో పాటు డ్యాన్సింగ్, మ్యూజిక్, పాటలు పాడటం వంటి పలు రంగాలలో ఆసక్తి కలిగించేలా పోస్టర్‌లు ఏర్పాటుచేయాలని సూచించారు. యూనివర్శిటీలోని టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది తమ పిల్లలను డే కేర్ సెంటర్‌కు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, ఐటి & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ. ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. ఎం.స్వరూపారాణి, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. జి.వి.ఆర్.ప్రసాదరాజు, హాస్టల్స్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి బి.నరేష్, ఏఈఈలు సి.హెచ్.సన్నీ ఫ్రాన్సిస్, బి.నవీన్, చిన్నారుల తల్లిదండ్రులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇ.రవి కుమార్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఇ.రవి కుమార్ సిద్ధాంత వ్యాసం "డేటా స్టోరేజ్ సెక్యూరిటీ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. ఇ.రవి కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని కెజి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.ఎస్.సాయి సత్యనారా యణరెడ్డి మరియు మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.బాబురెడ్డి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో సామాజిక భద్రత

– ర్యాలీలో పింఛన్లు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతో వృద్ధులు, వితంతువులు వికలాంగులకు సామాజిక భద్రత లభిస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ర్యాలి గ్రామంలో సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ముందుగా స్వగ్రామం వాడపాలెం, రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం, ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో జరిగిన సామాజిక ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయల పింఛను సొమ్మును అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుదే అని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని అన్నారు. కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని ఆలమూరు మండలలో 10,971 మందికి లబ్ధిదారులకు 4 కోట్ల 68 లక్షల 83 వేల రూపాయల సొమ్మును ప్రభుత్వం పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఆత్రేయపురం మండలంలో 9,637 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 93 వేల 24 వేల రూపాయల నగదును మరియు కొత్తపేట మండలంలో 10,428 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 43 లక్షల 95 వేల రూపాయల నగదును, రావులపాలెం మండలానికి సంబంధించి 11,865 మందికి 5 కోట్ల 3 లక్షల 31 వేల 5 వందల రూపాయల నగదును ప్రభుత్వం పంపిణీ చేసిందని వివరించారు. మొత్తంగా 42,901 వేల మందికి 18 కోట్ల 09 లక్షల 33 వేల 500 రూపాయల సొమ్మును పింఛనుదారులకు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, గుత్తుల పట్టాభి రామారావు, కాసా సాగర్, వైట్ల రవి ప్రసాద్, మద్దూరి సుబ్బారావు, అత్తిలి వెంకటేశ్వరరావు, మెర్ల నాగేశ్వరరావు, పెండెం వెంకన్న, గుమ్మడి ఆనందరాజు, పాలింగి రవిచంద్ర, బందెల గుర్రయ్య, దోమేటి శ్రీనివాస్, కూనపరెడ్డి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజప్ప కాలభైరవస్వామికి ప్రత్యేక పూజలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి వారి దేవస్థాన ఆవరణలో గల కాలభైరవ స్వామికి బ్రహ్మశ్రీ భాగవతుల శేషగిరిశర్మ ఆధ్వర్యంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప దీపావళి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, టిడిపి పట్టణ కార్యదర్శి తూతిక రాజు, తూతిక నాగు, కొల్లి దుర్గాప్రసాద్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపం ఉత్సవాలు



పాలకొల్లు,మేజర్న్యూస్: శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ఆకాశదీపం శుక్రవారం సాయంత్రం 5.15 నిమిషాలకు ప్రారంభించి 5.30కి ఆకాశ దీపం ముగించారు,పాడ్యమి ఘడియలు పాడ్యమి ఘడియలు ఉన్నప్పుడే దీపం పెట్టాలి అని ఆర్చుకులు చెప్పారు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ దీపోత్సవ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం చేశారు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్ నేతృత్వంలో జరిగింది,

సామాజిక పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి

ముదినేపల్లి,మేజర్న్యూస్ : సామాజిక పింఛన్లు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు అన్నారు. ప్రభుత్వ సామాజిక పింఛన్లను అల్లూరులో దావు నాగరాజు,వడాలిలో కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిడిపి అధికారంలోకి రాగానే ఇచ్చిన మొదటి హామీనినెరవేర్చడంజరిగిందన్నారు.వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు భవిష్యత్తులో ప్రభుత్వం పింఛన్లు అందించడం ద్వారా వారికి భరోసా కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీరాములు, పద్మ ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.